విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 14 నవంబరు 2025 8 పేజీలు

విజన్ యాక్షన్ ప్లాన్

- యూనిట్లు ఏర్పాటు చేసి నియోజవర్గాలను అభివృద్ధి చేయాలి
- కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశం

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేసి సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం, కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల జిల్లాలోని 6 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల సిబ్బందితో జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పాత కౌన్సిల్ సమావేశంలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆ ఆవరణలో పూల మొక్కలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని, కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారికి, నియోజకవర్గ శాసనసభ్యులకు ప్రత్యేకమైన క్యాబిన్లను ఏర్పాటు చేశారని,ఆ విధంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వీక్ష సమావేశం ద్వారా ఆరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లోని సిబ్బంది ఒకరి తర్వాత ఒకరు వారిని పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను అద్దంకి నియోజకవర్గంలో ఎండిఓ ఆఫీస్ నందు 2వ అంతస్తులో, పర్చూరు నియోజకవర్గంలో కొల్లా వారిపాలెం పంచాయతీ ఆఫీసులో,చీరాల నియోజకవర్గంలో ఎంపీడీవో కార్యాలయంలో,రేపల్లె నియోజకవర్గంలో ఎన్టీఆర్ ప్రాథమిక పాఠశాల ఒకటవ అంతస్తులో,వేమూరు నియోజకవర్గంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో రూ.8 లక్షలు కార్యాలయ ఫర్నిచర్, ఉపకరణాల కొరకు, రూ.2 లక్షల రూపాయలు కార్యాలయ పెయింటింగ్, మరమ్మత్తుల కొరకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్యాలయమునకు ఫర్నిచర్లు, ఉపకరణాలు సరఫరా చేసినట్లు, అవి ప్రతి నియోజకవర్గ యూనిట్‌కి అందాయా లేదా అని ఆయన సిబ్బందిని ఆరా తీశారు. కార్యాలయమునకు పెయింటింగ్, మరమ్మత్తులను 10 రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి షోలెం రాజు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, మున్సిపల్ డిఈ కృష్ణారెడ్డి, ఏపీ సిపిడిసిఎల్ ఈఈలు, డిఈలు పాల్గొన్నారు.

ఆహారంలో నాణ్యత ప్రధానం

ఏపీ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపి రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు శ్రీమతి గంజిమాల దేవి గురువారం ప్రకాశం జిల్లా, మార్కాపురం మండల పరిధిలో విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. తొలుత కమిషన్ సభ్యులు మార్కాపురం మండలం, రాయవరం గ్రామంలోని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను, రుచి చూచి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆహారంలో ఎప్పుడు నాణ్యత పాటించాలని సూచించారు. రోజు మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నారా లేక నేను వస్తున్నానని ఇలా చేశారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూం పరిశుభ్రత బాగుందని ఆమె ప్రశంసించారు. అనంతరం మార్కాపురం మండలం, గోగులాదిన్నె గ్రామంలో రేషన్ షాపును తనిఖీ చేశారు. లబ్ధిదారుల వివరాలు, రేషన్ పంపిణీ విధానాన్ని స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం సందర్శించి. పిల్లలకు, బాలింతలకు అందిస్తున్న పోష్టికాహార

మిగతా 2 లో ...

ప్రముఖ పారిశ్రామికవేత్త నాదెళ్ల (ఎన్ఎస్) ఇకలేరు 4 లో..

రైల్లో గంజాయి రవాణా చేస్తున్న

ముఠా గుట్టు రట్టు

- ఒకరి అరెస్ట్, మూడు కిలోల గంజాయి స్వాధీనం
- ఒడిస్సా తమిళనాడు రైలు మార్గంగా చేసుకొని గంజాయి రవాణా

విశాలాంధ్ర - సింగరాయకొండ : ఒరిస్సా నుంచి తమిళనాడుకు రైలు మార్గాన్ని అడ్డాగా చేసుకునికి గంజాయి రవాణా, చెలామణి చేస్తున్న ముఠాలను అరికట్టడంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు స్వీయ పర్యవేక్షణలో ఈగల్ బృందం నిరంతర నిఘా ఏర్పాటు చేసి, నియంత్రణలో భాగంగా నిఘా బృందాలు పసిగట్టి గురువారం సింగరాయకొండ మండల రైల్వేస్టేషన్ లో ఎర్నాకులం లక్నో ఎక్స్ప్రెస్‌లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకొని రిమాండ్కి తరలించారు. నిత్యం రైలు మార్గం ద్వారా గంజాయి రవాణా సమాచారంతో ఈగల్ బృందం దాడు లను చేపట్టింది. గురువారం ఎర్నాకులం నుండి అక్రమంగా మూడు కిలోల గంజాయిని రవాణా చేస్తున్న ఎస్. గోవిందన్‌ని

మిగతా 2 లో ...

నిరంతర నిఘా

- నేరచరిత్ర గల వ్యక్తుల కదలికలను ఆరా తీయాలి
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ గురువారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. డీపీఓకి సంబంధించిన పెండింగ్ కరెంట్స్, పీజీఆర్ఎస్ సెల్‌కు సంబంధించిన పిటిషన్‌ల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, విచారణ దశలో ఉన్న తీవ్రమైన నేరాలు, ఆస్తి సంబంధిత కేసులు, పోక్సో కేసులు,మహిళా సంబంధిత కేసులు, గంజాయి సంబంధిత కేసులు, పీడీ చట్టం అమలు,పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ, సమన్లు, విచారణ దశలో ఉన్న కేసుల పురోగతి,రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలు, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కౌన్సిలింగ్, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, తీరప్రాంత భద్రత, పర్యాటకుల రక్షణకు తీసుకుంటున్న చర్యల తదితర అంశాల గురించి సమీక్షించారు. జిల్లా పరిధిలో ఎక్కడా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వలన యువత, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. కనుక యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని చెప్పారు. వారు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఎవరైనా నేరాలకు పాల్పడతారని సమాచారం వస్తే వారికి ముందుగానే కౌన్సిలింగ్ నిర్వహించి, నేరాలు జరగకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచితే వారు నేరం చెయ్యాలనే ఆలోచన వారికీ కలగదన్నారు.మహిళలకు సంబంధించిన నేరాలు,పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని గురించి ఆరా తీశారు.సంబంధిత కేసుల్లో ఫిర్యాదు అందిన వెంటనే వేగవంతంగా దర్యాప్తు చేపట్టాలని పేర్కొన్నారు.తగిన సాక్ష్యాధారాలతో ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల,చీరాల, రేపల్లె డిఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండి.మోయిన్, ఎ.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, డిసిఆర్బి డిఎస్పి పి.బాల మురళీకృష్ణ, జిల్లాలోని సీఐలు,ఎస్సైలు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు మంత్రి ప్రశంస

విశాలాంధ్ర నాగులుప్పలపాడు: మొంథా తుఫాన్ సమయంలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ సిబ్బందిని సమన్వయం చేస్తూ విశేష సేవలు అందించిన ఎంపీడీవో తేళ్ల రవికుమార్‌ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అభినందించారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రశంసా లేఖను ఆయనకు పంపించారు.

డంపింగ్ యార్డును ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ పంచాయితీ సంబంధించిన తడి చెత్త,పొడి చెత్త వ్యర్థాలను వేయడానికి బల్లికురవ వీర్లచెరువు ప్రక్కన డంపింగ్ యార్డును గతంలో ఏర్పాటు చేసి ఉన్నారు.ఇటీవల తుఫాను నేపథ్యంలో కురిసిన భారీ వర్షాలకు డంపింగ్ యార్డులో నీరు చేరి తడి చెత్త,పొడి చెత్త వెయ్యటానికి ఇబ్బందికరంగా ఉండటంతో పంచాయితీ చెత్త రుక్షాల వాహనాలు రోడ్డు ప్రక్కన పడవేయడంతో దుర్వాసన వస్తుంటే ఇటీవల ఈ సమస్యను బల్లికురవ ఎండీఓ కుసుమకుమారికి సమాచారాన్ని అందించడంతో స్పందించిన ఎండీఓ కుసుమకుమారి బల్లికురవ సెక్రెటరీతో ఫోన్లో మాట్లాడి వెంటనే రోడ్డు పక్కన చెత్తను తొలగించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్‌కు కేటాయించిన స్థలంకు గ్రావెల్ తోలించే ఆలోచన ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ టీడీపీ నాయకులు గొట్టిపాటి కిషోర్,అంబడిపూడి కాశి పాల్గొన్నారు.

ముఠా గుట్టు రట్టు

(మొదటిపేజీ తరువాయి)

అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కి పంపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలనుండి వస్తున్న విన్నపాలకు ప్రాధాన్యత ఇచ్చి ఈగల్ బృందం సుధాకర్, ఎ ఎస్సై మహబూబ్ బాషా ఆద్వర్యంలో ఈగల్ బృందం దాడులు చేపట్టి గంజాయి అక్రమ రవాణాలో చెక్ పెడుతూ గత మూడు నెలల్లో గంజాయి చెలామణి చేస్తున్న పది మంది పై కేసులు నమోదు చేసి 14 మందిని అరెస్ట్ చేసి వారి వద్దనుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కి పంపారు. ఈ సందర్భంగా ఈగల్ బృందం సి ఐ సుధాకర్ మీడియా తో మాట్లాడుతూ జిల్లా ఎక్కడయినా ఎవరయినా గంజాయి రవాణా చెలామణి చేసినా, సేవించినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఆహారంలో నాణ్యత ప్రధానం

(మొదటిపేజీ తరువాయి)

వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ మహిళలు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం మార్కాపురంలో మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సందర్శించి వంటశాలను పరిశీలించారు. మెనూ కచ్చితంగా పాటించాలని, అలాగే వంటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మార్కాపురంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శించి మెనూ పాటించకపోవడం గమనించిన కమిషన్ సభ్యురాలు విద్యార్థులనీ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇక్కడ ఏం సరిగా పెట్టడం లేదు అని చెప్పారు. వారానికి 6 సార్లు గుడ్లు ఇవ్వాల్సిన చోట 2 సార్లు మాత్రమే ఇస్తున్నారని, సాయంత్రం పండ్లు ఇవ్వటం లేదని, 301 మంది విద్యార్థులు ఉన్న కూడా 2 లీటర్లు పాలు మాత్రం ఇస్తున్నారని, త్రాగు నీరు సరిగా ఇవ్వటం లేదని, 15. పిల్లలతోనే చపాతీలు రుద్దిస్తున్నారని, అన్నం సరిపడ పెట్టడం లేదని మళ్ళీ వెళితే తిడుతున్నారని వంటి సమస్యలు చెప్పారు. విద్యార్థులు చెప్పిన సమస్యలు విన్న ఆమె తీవ్రంగా పరిగణించారు. ప్రభుత్వం విద్యార్థులకి మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించటానికి అధిక మొత్తంలో నగదు వెచ్చిస్తుందని ఇలాంటి వారి వల్ల విద్యార్థులు నష్టపోకూడదు అని, ప్రిన్సిపాల్‌ను పూర్తిగా విధుల నుండి తొలగించేలా సంబంధిత శాఖ అధికారులకు రిపోర్ట్ పంపించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. అదే విధంగా వంట సిబ్బందిని కూడ తొలగించాలన్నారు. ఈ విషయం లో నిర్లక్ష్యం వహిస్తే సహించనని, కమిషన్ తరుపున కూడా సుమోటోగా తీసుకుంటాం అని ఆమె చెప్పారు. విద్యార్థులకి అందించే సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారి మీద అయిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కమీషన్ సభ్యులు వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, డీఎం సివిల్ సప్లైస్ వరలక్ష్మి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మ నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

18న దళిత, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ నిరసన

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దళిత గిరిజన మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ఈనెల 18న మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం పోరాడాలని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు. మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్ధకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణ మించాయన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్కక్ సిలాట్ రాష్ట్రస్థాయి లీగ్‌లో విజేతలుగా.బాలికలు

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియా పెన్కక్ సిలాట్ స్టేట్ లెవెల్ లీగ్ 2025-26 పోటీల్లో ప్రకాశం జిల్లాకు చెందిన 15 మంది ఆడపిల్లలు అద్భుత విజయాలు సాధించి, జిల్లాకు గౌరవం తెచ్చిపెట్టారు. ఈ క్రీడలలో స్వర్ణ పతక విజేతలుగా మాన్వి, తీక్షిక, అనిషా, దీప్తిక, రుచిత, రజత పతక విజేతలుగా హర్షిత, మహ్విష్, కాంస్య పతక విజేతలుగా జస్విత రెడ్డి, గుణశ్రీ, దన్వి శ్రీ నిలిచారు. ఈ పోటీల్లో ఒంగోలు పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ప్రతిభ కనబరిచారు. వీరి విజయానికి ప్రేరణగా నిలిచిన ప్రకాశం జిల్లా పెన్కక్ సిలాట్ అసోసియేషన్ కోచ్‌లు ముని శేఖర్ రెడ్డి మరియు ప్రేమ్ కుమార్, అలాగే అసోసియేషన్ సభ్యుల కృషి, శిక్షణా కార్యక్రమాలు, కోర్సులు, నిరంతర ప్రోత్సాహం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయి. ఈ విజయంపై పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.డాక్టర్ ఐ. దేవి ప్రసాద్, ఫిజికల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, దుర్గ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సీరికల్చర్ (రిటైర్డ్),షరీఫా, భాష్యం స్కూల్ (ఆర్‌పీ బ్రాంచ్, ఒంగోలు) ప్రిన్సిపల్,మరియు బాబు, హైకోర్టు అడ్వకేట్‌లు అభినందించారు.అనంతరం వీరు మాట్లాడుతూ "ప్రకాశం జిల్లా విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను చూపడం గర్వకారణం. ఇలాంటి విజయాలు మరింత మంది బాలికలకు ప్రేరణగా నిలుస్తాయి," అన్నారు.

ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన ఏ1గ్లోబల్ కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర - మార్కాపురం : అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన ఇన్ఫోసిస్ కంపెనీలో స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న డి.పల్లవి అసిస్టెంట్ సిస్టం ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ మేరకు తనకు గురువారం ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. ఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని పల్లవి ను కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, డైరెక్టర్ మసూద్ అలీ బేగ్, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్, డిపార్ట్మెంట్ హెడ్ మహమ్మద్ రఫీ,డీన్ శివకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన పల్లవి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కళాశాల ప్రాంగణంలో చక్కటి విద్యను అందించారని అందువల్లనే బహుళ జాతి కంపెనీ అయిన ఇన్ఫోసిస్‌లో తనకు గొప్ప అవకాశం లభించిందని చాలా ఆనందంగా ఉన్నానని నాకు అన్ని విధాలుగా సహకరించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్, ట్రైనింగ్, ప్లేస్మెంట్ సిబ్బందికి పల్లవి కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రాణం చాలా విలువైనది'

ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

విశాలాంధ్ర-దొనకొండ: మనిషికి ప్రాణం చాలా విలువైనది కనుక బాధ్యతా రాహిత్యంగా వాహనాలు నడపరాదంటూ ప్రకాశం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. నూతనంగా జిల్లా బాధ్యతలు చేపట్టిన తాను సాధారణ తనిఖీ నిమిత్తం గురువారం దొనకొండ పోలీస్ స్టేషన్‌కు విచ్చేశారు. త్రిపురాంతకం సీఐ జి.అస్సాన్, దొనకొండ ఎస్ఐ టి.త్యాగరాజు వారికి గౌరవ స్వాగతం పలికారు. ముందుగా ప్రాంగణంలోని 1938 నాటి పోలీస్ స్టేషన్ పాత భవనం, నేడు వాడుకలో ఉన్న భవనాలను ఆయన పరిశీలించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించటాన్ని అరికట్టి ప్రజలకు శాంతి భద్రతల పట్ల నమ్మకాన్ని కలిగించటం, రోడ్డు ప్రమాదాలు జరగటానికి ముఖ్యంగా బాధ్యత లేకుండా మద్యం సేవించి వాహనాలు నడపటం, మితి మీరిన వేగం, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వటమేనని, రోడ్లు బాగు అవుతున్నా ప్రజలు మాత్రం ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు తగిన చర్యలు చేపట్టడం వంటి ప్రధానమైన మూడు అంశాలపై తాము దృష్టి సారించామన్నారు. ప్రజలకు జవాబుదారీతనంతో ఉంటూ సిబ్బంది మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో దర్శి డిఎస్‌పీ బి.లక్ష్మీనారాయణ, పొదిలి సీఐ యం.రాజు, త్రిపురాంతకం సీఐ జి.అస్సాన్, ఎస్ఐ టి.త్యాగరాజు ఉన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దు

విశాలాంధ్ర -ముండ్లమూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పోలవరం గ్రామంలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా 17 మెడికల్ కళాశాలను తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తే ప్రజలు చూస్తూ మౌనం వహించరన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఆపడమే లక్ష్యంగా ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు. ఈ

కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం కృష్ణారెడ్డి, మండల కమిటీ మెంబర్ గురవారెడ్డి, సీనియర్ నాయకులు కే అంజయ్య, ఎన్ సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, ఆంజనేయులు, సంజయ్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో స్వచ్ఛత సాధించాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో స్వచ్ఛత సాధించాలని జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి అన్నారు. తాళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయితీల సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైనది. ఎంపీడీఓ అజిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి పంచాయితీలో అపరిశుభ్రంగా ఉన్నట్లయితే వ్యాధులు ప్రజలే అవకాశం ఉన్నందున ముందుగా క్లీన్ అండ్ గ్రీన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

ALPHA COLLEGE OF EDUCATION
Kothapeta, Kanigiri (M)- 523230, Prakasam Dist, A.P.
(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University)
website: www.alphacollegeofeducation.in, Email : alphabed7@gmail.com
B.Ed ADMISSIONS NOTIFICATION : 2025
CATGORY-B (25%) UNDER MANAGEMENTQUOTA & SPOT ADMISSIONS (CATEGORY-A)
Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidates seeking admission into two Years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B Seats.
CAT-B Spot admissions will be conducted at college from 14-11-2025 to 15-11-2025. Interested candidates may come with all original certificates and Tuition fee.
Vacancy Position : Category -B (Management Quota) - 25 Seats
Category -A (Spot Admission) - 75 Seats
EWS Quota - 10 Seats
Cell: 70952 02040, 98855 10345. PRINCIPAL : 98855 10345

ANDHRA KESARI COLLEGE OF EDUCATION
Chakirala (V), KANIGIRI (M)- 523254, Prakasam Dist., A.P.
(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University)
website: www.andhrakesaricollegeofeducation.in, email : andhrakesaribedcollege@gmail.com
B.Ed ADMISSIONS NOTIFICATION : 2025
CATGORY-B (25%) UNDER MANAGEMENTQUOTA & SPOT ADMISSIONS (CATEGORY-A)
Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidates seeking admission into two Years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B Seats.
CAT-B Spot admissions will be conducted at college from 14-11-2025 to 15-11-2025. Interested candidates may come with all original certificates and Tuition fee.
Vacancy Position : Category -B (Management Quota) - 25 Seats
Category -A (Spot Admission) - 75 Seats
EWS Quota - 10 Seats
Cell: 70952 02040, 98855 10345. PRINCIPAL : 98855 10345

OMEGA COLLEGE OF EDUCATION (B.Ed)
PAMURU-523108, Prakasam Dist, A.P.
(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University)
Email : omegedu@gmail.com, Cell: 97048 65889.
B.Ed ADMISSIONS NOTIFICATION : 2025
CATGORY-B (25%) UNDER MANAGEMENTQUOTA & SPOT ADMISSIONS (CATEGORY-A)
Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidates seeking admission into two Years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B Seats.
CAT-B Spot admissions will be conducted at college from 14-11-2025 to 15-11-2025. Interested candidates may come with all original certificates and Tuition fee.
Vacancy Position : Category -B (Management Quota) - 25 Seats
Category -A (Spot Admission) - 70 Seats
EWS Quota - 10 Seats
Secretary & correspondent : 94404 79810 PRINCIPAL : 97048 65889

KALAM B.Ed COLLEGE (B.Ed)
Kasipuram Road, Kanigiri- 523230, Prakasam Dist, A.P.
(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University)
website: www.kalamcollege.org, Email : kalamcollegeskanigiri@gmail.com
B.Ed ADMISSIONS NOTIFICATION : 2025
CATGORY-B (25%) UNDER MANAGEMENTQUOTA & SPOT ADMISSIONS (CATEGORY-A)
Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidates seeking admission into two Years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B Seats.
CAT-B Spot admissions will be conducted at college from 14-11-2025 to 15-11-2025. Interested candidates may come with all original certificates and Tuition fee.
Vacancy Position : Category -B (Management Quota) - 25 Seats
Category -A (Spot Admission) - 50 Seats
EWS Quota - 10 Seats
Secretary & correspondent : 96408 61116 PRINCIPAL : 9912417759

ABR COLLEGE OF EDUCATION (B.Ed)
China Irlapadu (V), Kandukur Road , KANIGIRI (M)- 523254, Prakasam Dist., A.P.
(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University)
website: www://abrcedu.com, email : rasool3b@gmail.com
B.Ed ADMISSIONS NOTIFICATION : 2025
CATGORY-B (25%) UNDER MANAGEMENTQUOTA & SPOT ADMISSIONS (CATEGORY-A)
Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidates seeking admission into two Years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B Seats.
CAT-B Spot admissions will be conducted at college from 14-11-2025 to 15-11-2025. Interested candidates may come with all original certificates and Tuition fee.
Vacancy Position : Category -B (Management Quota) - 25 Seats
Category -A (Spot Admission) - 74 Seats
EWS Quota - 10 Seats
Cell: 9848448318, 79896 95676. PRINCIPAL : 98484 48318

26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం

– నీలం నాగేంద్ర పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : నవంబర్ 26న 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని దళిత బహుజనులు ఘనంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ, దళితుల పోరాటాలు, ఆచరణ వల్లే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించలేదన్నారు. అంబేద్కరిస్టులు, దళితులు సొంత ఖర్చులతో దేశవ్యాప్తంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహిస్తూ వచ్చారన్నారు. దీంతో ఈ ఆనవాయితీని కేంద్ర ప్రభుత్వం అనివార్యంగా కొనసాగించాల్సి వచ్చిందన్నారు.

తాళ్లూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర -తాళ్లూరు: తాళ్లూరు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు గురువారం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తాళ్లూరు పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను, ప్రతి గదిని పరిశీలించి భవన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు శుభ్రంగా ఉండటం, క్లీన్ అండ్ గ్రీన్‌గా ఆవరణ ఉండటం, మంచి ప్రశాంత వాతారణంలో స్టేషన్ పరిసరాలు ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసారు. సిబ్బందికి పలు సూచనలు చేసారు. దర్శి డీఎస్పీ లక్ష్మి నారాయణ, సీఐ రామా రావు, ఎస్ ఐ మల్లిఖార్జున రావు, ఎ ఎస్సై భాస్కరరావు లు ఆయన వెంట ఉన్నారు.

పంచాయతీ ప్రత్యేక అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర - వేటపాలెం : 2025–26 సంవత్సరానికి ఆమోదించబడిన వార్షిక కార్యాచరణ ప్రణాళిక మేరకు,జిల్లా ప్రజాపరిషత్,ఒంగోలు వారు ఇచ్చిన ఆదేశాలనుసారం వేటపాలెం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వేటపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.రాజేష్ బాబు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పంచాయతీల పరిపాలన,అభివృద్ధి కార్యక్రమాల అమలు, ఆర్థిక పారదర్శకత,ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీడీవో యం.రాజేష్ బాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి పంచాయతీ వ్యవస్థ బలంగా ఉండాలని అందుకే ఈ శిక్షణా కార్యక్రమం కీలకం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు,సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కొల్లూరు : గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు కొల్లూరు, అనంతవరం శాఖా గ్రంథాలయాధికారులు వై.రాంబాబు, జి. కనకదుర్గ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను పునస్కరించుకొని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో చిత్రలేఖనం, వ్యాసరచన, ముగ్గుల పోటీలు, కథల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

SRI LAKSHMI SRAVANI COLLEGE OF EDUCATION (B.Ed)
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
Under the Management of Little Flowers Educational Society
Ravinuthala Road, MEDARAMETLA - 523 212, BAPATLA Dt, A.P.
Ph: 96322 44006, www.slseducation.in
B.Ed. Admission Notification for Category 'A' & 'B' Seats
Applications are invited from eligible candidates for Management Quota (Category-B) & Spot Admissions (Category-A) Seats for the academic year 2025-2026.
Category - A: 37 Seats | Category- B:12 Seats | EWS: 05 Seats | TOTAL: 54 Seats
Application form can be downloaded from college website: www.slseducation.in or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person / online between 10 am to 5 pm on any working day or by post on or before 15/11/2025. Selection of candidates will be made as per Government / APSCHE guidelines, Andhra Pradesh.
PRINCIPAL Secretary & Correspondent

College Code : BVSR Estd : 2007
SRI BUCHEPALLI VENKAYAMMA SUBBAREDDY COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
(Under the Management of SRI SURYA SOCIAL SERVICE SOCIETY)
CHIMAKURTHY, Prakasam Dt, A.P.- 523226.
Ph: 98495 12126, 98485 47462, www.sbvsrcoe.com, mail : sbvsrcoe@gmail.com
B.Ed. Admission Notification for Category 'A' & 'B' Seats
Applications are invited from eligible candidates for Management Quota (Category-B) & Spot Admissions (Category-A) Seats for the academic year 2025-2026
Category - A: 74 Seats | Category- B:25 Seats | EWS: 10 Seats | TOTAL: 109 Seats
Application form can be downloaded from college website: www.sbvsrcoe.in or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person / online between 10 am to 5 pm on any working day or by post on or before 15/11/2025. Selection of candidates will be made as per Government / APSCHE guidelines, Andhra Pradesh.
PRINCIPAL Secretary & Correspondent

College Code : SVSC Estd : 2016
SRI VENKATA SAI COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
ADDANKI, Bapatla Dt, A.P.- 523201. Cell: 9346347043, 9676167299
www.srivenkatasai.com, Mail .srivenkatasaicollegeofeduadk@gmail.com
Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat- A / left over seats (Spot Admissions) for the Academic Year 2025-2026.
Category A Seats: 75 & EWS - 10
Category B- Seats : 25
Total Vacancies : 110
Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college Website / Post/ Mail on or before 15/11/2025 for selection of candidates. Note: Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
PRINCIPAL Secretary & Correspondent

College Code : SSCO
SRI SAI COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
Plot No: 213/2, ONGOLE, Prakasam Dt, A.P.- 523002.
Ph: 99120 83832, www.sscoe.co.in, mail : srisaibedcollege154@gmail.com
Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat- A / left over seats (Spot Admissions) for the Academic Year 2025-2026.
Category A Seats: 74 & EWS - 10
Category B- Seats : 25
Total Vacancies : 109
Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college Website / Post/ Mail on or before 15/11/2025 for selection of candidates. Note : Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
PRINCIPAL Secretary & Correspondent

College Code : BAKR Estd : 2007
BA & KR COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
MEDARAMETLA, Bapatla Dt, A.P.- 523212. Cell : 92900 61586, 98491 15524,
Web: https://bakrcollegeofeducation.com, mail : bakrbedcollege@gmail.com
Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat- A / left over seats (Spot Admissions) for the Academic Year 2025-2026.
Category A Seats: 70 & EWS - 10
Category B- Seats : 25
Total Vacancies : 105
Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college Website / Post/ Mail on or before 15/11/2025 for selection of candidates. Note: Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
PRINCIPAL Secretary & Correspondent

ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పీసీపల్లి : ప్రజల దాహార్తి తీర్చటమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి తాగునీటి సరఫరా ప్రాజెక్టులో భాగంగా ఐదు నియోజకవర్గాల్లో రూ.1290 కోట్లు అంచనా వ్యయంతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను ఏర్పాటు చేయటంలో భాగంగా గురువారం కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలంలోని పెద అలవలపాడు గ్రామంలో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నూతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా తాగు నీటిని వీలైనంత త్వరగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం ఈ ట్యాంక్ నిర్మాణాలను చేపడుతుందని అన్నారు. ట్యాంక్ నిర్మాణం పూర్తయితే గ్రామస్తులకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవీ కృష్ణారావు ప్రాజెక్టు అధికారులు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ఏపీవో కోటయ్య మండల అధికారులు పిఏసిఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య గద్దం బాలసుబ్బయ్య పువ్వాడి నాగరాజు నాగోతి శ్రీనివాసులు పువ్వాడి బ్రహ్మయ్య నాగేంద్రబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

శ్రీపతి సతీష్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : నివాసిత ఆమోదయోగ్యమైన అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ స్థానిక కొండేపి ఎమ్మార్వో శ్రీనివాస్‌కి వినతి పత్రం సమర్పించారు. శ్రీపతి సతీష్ మాట్లాడుతూ కొండేపి మండలంలో ఉన్న నిరుపేదలకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా అర్హులను గుర్తించి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలను కేటాయించాలని నివాస ఆమోదయోగ్యమైన స్థలాలను సేకరించి అర్హులైన పేద ప్రజలకు ఇవ్వాలని సతీష్ డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ముంపుకి గురవుతూ స్మశానాల పక్కన కేటాయించవద్దని ఎమ్మార్వోని సతీష్ ప్రత్యేకంగా కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శశి కుమార్ కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గంగుల పోలయ్య యువజన కాంగ్రెస్ నాయకులు చందు రవి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై కళాజాత

విశాలాంధ్ర -ముండ్లమూరు: బ్యాంకు సేవల గురించి, ప్రజలకు అందించే రుణాలపై కళాజాత బృందం గురువారం ముళ్ళమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకాశం జిల్లా సహకార బ్యాంకు ఒంగోలు వారి నేతృత్వంలో నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత గురించి ఎం.రమేష్ బుర్రకథ బృందం ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు ఇచ్చేటువంటి గృహ రుణాలు, విద్యా రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, బీమా సౌకర్యం గురించి, ఇన్సూరెన్స్ బీమా గురించి వివిధ రుణాల సేవల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాజాత నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు ఎల్ మాధవి లత, ఉపాధ్యాయులు కేఎస్ఆర్ కోటేశ్వరరావు, కే లక్ష్మీరాజ్యం, పివి పద్మావతి, కె.శ్రీనివాసరావు, పిడిఐ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర -కొనకనమిట్ల : మండలంలోని పెదారికట్ల గ్రామంలో గల పశు వైద్యశాల సమీపంలో పరిసరాలను టిడిపి నాయకులు బాపత్రి కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను నిర్వహించారు. వైద్యశాల సమీపంలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని దెబ్బలను తొలగించారు. ఈ పనులను ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ, ఈఓఆర్డి శ్రీదేవిలు పరిశీలించారు. గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య పనులను పరిశీలించారు.

కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర -కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని గదులను, కంప్యూటర్ గది లాకప్ గదులను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారికి సూచనలు చేశారు.

టీడీపీ అభ్యున్నతికి కృషి : ఇడమకంటి

విశాలాంధ్ర -తాళ్లూరు: తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ల ఆదేశాల మేరకు పనిచేస్తానని తాళ్లూరు వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తన సతీమణి మాజీ వైస్ ఎంపీపీ ఇడమకంటి రమాదేవి, వారి అనుచరులు 30 కుటుంబాలతో కలిసి తాళ్లూరు నుండి దర్శి తరలివెళ్లారు. పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి , డాక్టర్ కడియాల, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఆధ్వర్యంలో పార్టీ కండువాలు వేసి వైస్ ఎంపీపీ దంపతులను, వారి అనుచరులను పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వైసీపీలో కార్య కర్తలను, నాయకులకు సముచిత స్థానం లేక పోవటంతో ఆపార్టీని వీడి, అభివృద్ధి వైపు పయనిస్తున్నారని అన్నారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త నాదెళ్ల (ఎన్ఎస్) ఇకలేరు

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్ఎస్ విద్యా సంస్థల వ్యవస్థాపక అధినేత, ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాదెండ్ల సుబ్రమణ్యం (75) అనారోగ్యంతో గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. దీంతో పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని ప్రముఖ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నేడు పరిస్థితి విషమించడంతో ఉదయం మృతి చెందారు. ఈయన స్వస్థలం బెస్తవారిపేట గ్రామం. చిన్న వయసులోనే అక్కడ నుంచి మార్కాపురం చేరుకున్నారు. ప్రాథమిక విద్యను ఇక్కడ పూర్తి చేసుకున్న ఈయన డిగ్రీ ఉన్నత విద్యను నర్సరావుపేటలో చదివారు. విద్య అనంతరం మార్కాపురంలో నివాసం ఏర్పరచుకున్న ఈయన కిరోసిన్ డీలర్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి)డీలర్ గా స్వయం కృషితో ఎంతో కష్టపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటూ మరోవైపు పారిశ్రామిక వేత్తగా ఈ ప్రాంతంలో ఎదిగారు. విద్యావేత్తగా, పారిశ్రామిక వేత్తగా ఉన్నత స్థాయికి చేరుకున్న ఈయన పశ్చిమ ప్రకాశంలో విద్యా రంగాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అగ్రికల్చర్, హార్ట్ కల్చర్, న్యాయ కళాశాల, ఫార్మసి కళాశాలను స్థాపించి వేల మంది విద్యార్థులకు సామాజిక దృక్పథంతో విద్యను అందించడంతో పాటు ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు.

సేవా కార్యక్రమాలు...

విద్యారంగ అభివృద్ధితో పాటు మరోవైపు ఎన్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి తద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

ఎన్ఎస్ కుటుంబ నేపథ్యం

నాదెళ్ల సుబ్రమణ్యం కు భార్య నాగవేణి, ఏకైక కుమారుడు చంద్రమౌళి, ముగ్గురు కుమార్తెలు వున్నారు. ప్రస్తుతం ఎన్ ఎస్ వ్యాపార లావాదేవీలను ఆయన కుమారుడు, విద్యావేత్త నాదెళ్ల చంద్ర మౌళి చూస్తున్నారు.

నేడు మార్కాపురం రానున్న పార్థివ దేహం

అనారోగ్యంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఎన్ ఎస్ పార్థిక దేహాన్ని నేడు మార్కాపురం తరలించనున్నట్లు వారి కార్యాలయం సిబ్బంది తెలిపారు.

'క్విస్'లో 26న అంతర్జాతీయ సదస్సు

- బ్రోచర్‌ను ఆవిష్కరించిన యాజమాన్యం
- అంతర్జాతీయ యూనివర్సిటీల భాగస్వామ్యంలో నిర్వహణ

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో నవంబర్ 26న అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి మీడియాకి తెలియజేశారు. ఇంటర్నేషనల్ మల్టీ కాన్ఫరెన్స్ ఆన్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీఏఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ మౌళిచంద్ర పర్యవేక్షించారు.

మెనూ ప్రకారమే భోజనం పెట్టాలి

గంజి మాలాదేవి

విశాలాంధ్ర -కొనకనమిట్ల : మండలంలోని మరిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాలాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. రెండు పాఠశాలలో విద్యార్థులకు పెట్టే భోజనాన్ని నిశితంగా పరిశీలించారు. ఆహారాన్ని తిని రుచి చూచారు. వంటగది పరిసరాల పరిశుభ్రత పదార్థాల్లోని నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ద్వారా సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కుకింగ్ నిర్వాహకులను సన్మానించి, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు నాగేశ్వరరావు, హరినాథ్ రాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్, ఉపవిద్య శాఖ అధికారి ఎం.శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారులు ఎస్కే దాంగే షరీఫ్ బిరిగె నరసింహారావు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ కార్యవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మండలం టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి పరిశీలకులు నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పార్టీకి ప్రభుత్వానికి వారధిగా ఉంటూ మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

సునీల్ కుమార్‌ను కలిసిన గన్నెపూడి

విశాలాంధ్ర - కారంచేడు : సుప్రీం నాయకుడు పీ.వీ సునీల్ కుమార్‌ని గన్నెపూడి సుందర్ అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏఐయం) రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గానికి ఏ.ఐ.యం కన్వీనర్‌గా నియమితులైన సుందర్ మధిర శేషయ్య తనపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర నాయకుడిని పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏ.ఐ.యం అధ్యక్షులు కురాకుల ఇస్సాక్ బాబు, ఏ.ఐ.యం సీనియర్ సలహాదారుడు కట్ట రత్నరాజు, అరుణ్ పాల్గొన్నారు.

రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : రైతులకు రబీ-2025కు సంబంధించి శనగ విత్తనాల పంపిణీకి అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు కావ్య గురువారం ప్రకటనలో తెలిపారు. శనగల ధర క్వింటా రూ.7,800 గాను 25 శాతం రాయితీ పోను రైతులు చెల్లించవలసిన ధర క్వింటాకు రూ.5,850 చెల్లించాలని వారు తెలిపారు. ఆధార్, పాస్ బుక్ జిరాక్స్ తీసుకోని రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : మెనూ ప్రకారమే విద్యార్థులకు ప్రతిరోజు భోజనం అందించాలని ఎంఈఓ-1 పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మండలంలోని అనంతవరం,యనమదల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి,మధ్యాహ్న భోజన పథకం జరుగుతున్న తీరును ఎస్ఏ1 పరీక్షలు జరుగుతున్న తీరును,విద్యార్థుల స్థాయిలను పరిశీలించారు. ప్రధానోపాధ్యా యులు పామర్తి రవికుమార్,గుంటుపల్లి శ్రీనివాసరావు,పాలపర్తి శ్రీనివాసరా వులు పాఠశాలల్లో జరుగుతున్న కార్యక్రమాలను గురించి తెలియజేశారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకురాలు వసుంధర దేవి తెలిపారు. గురువారం గ్రంథాలయంలో వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అభివృద్ధి వేదిక అధ్యక్షులు మనం త్రిమూర్తులు మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు శుక్రవారం బాలల దినోత్సవంతో ప్రారంభిస్తామన్నారు. 20వ తేదీ వరకు వివిధ అంశాల మీద వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాసంఘాల నాయకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి,దివాకర్ దత్తు పాల్గొన్నారు.

వేమూరులో....

విశాలాంధ్ర - వేమూరు : ఈనెల 14వ తేదీ నుండి వేమూరు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపనున్నట్లు శాఖా గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీనివాసరావు తెలియజేశారు. విద్యార్థులకు వారం రోజులు పాటు వ్యాసరచన పోటీలు, గ్రంథాలయ పితా మహుల ను స్మరించుకోవడం పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

నియోజకవర్గాల అభివృద్ధి కోసం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్

కలెక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బాపట్ల నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలకు కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలలో ఎమ్మెల్యే అధికారులతో సమావేశాలు నిర్వహించుకోవచ్చన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజలను కలుసుకొని మాట్లాడు కోవడానికి వారి సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మంచి వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించుకోవడానికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సందర్భంగా బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సి.పి.ఓ ఎస్.రాజు,జిల్లా పంచాయితి అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,తహసిల్దార్ సలీమా,తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలోని గ్రామాలలో దొంగలు తెగబడుతున్నారు. పలు గ్రామాలలో కోళ్లు,మేకలు మొదలుకొని సెల్ ఫోన్లు, బైకులు దొంగతనాలు చేస్తూ పోలీసులకు దొరకకుండా తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో కావూరు గ్రామంలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు ఇంట్లో అగంతకుడు ప్రవేశించి ఆమెను బెదిరించి స్వల్పంగా గాయపరిచి దొంగతనానికి తెగబడ్డాడు. ఆమె మెడలో ఉన్న 7 తులాల బంగారం,4000 నగదు,సెల్‌ఫోను తీసుకొని ఉడాయించాడు. సంఘటన జరిగిన వెంటనే 100కి ఫోన్ చేసి చెప్పిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన దొంగతనంపై విచారణ జరిపారు. నిరంతరం గ్రామాలలో నిఘా పెంచి గస్తీ ముమ్మరం చేస్తున్నామని పోలీసులు చెప్తున్నప్పటికీ దొంగతనాలకు అడ్డుకట్ట పడటం లేదు. రాబోయే రోజుల్లో మరిన్ని చోరీలు జరిగే అవకాశం ఉందని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

బిడ్డల కలల సాకారానికి తల్లిదండ్రులు సహకరించాలి

భారత నావికా దళ లెఫ్టినెంట్ కమాండర్ బొడ్డపాటి ఐశ్వర్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏ రంగంలోనైనా మహిళలు పురుషుల కంటే తక్కువ కాదని,తమ లక్ష్య సాధనలో వారికి మార్గనిర్దేశం చేసే ఉన్నత వ్యక్తుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అడుగు ముందుకేయాలని,తమ బిడ్డల కలలను సాకారం చేసుకునేందుకు తల్లిదండ్రులు సంపూర్ణంగా సహకరించాలని భారత నావికా దళ లెఫ్టినెంట్ కమాండర్ బొడ్డపాటి ఐశ్వర్య అన్నారు. వ్యవసాయ కళాశాలలో దీక్షారంభం మూడవ రోజు కార్యక్రమంలో జూమ్ సమావేశం ద్వారా అతిథి ఉపన్యాసం చేస్తూ ఆమె నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసింగిస్తూ ఆడబిడ్డనైనప్పటికీ తనకు తన పెద్దలు, సహచరులు ఇచ్చిన ప్రోత్సాహంతో నన్ను నేనే ఉత్సాహపరచుకుంటూ ఐ.ఎన్.ఎస్.వి తరిణిలో ప్రపంచాన్ని చుట్టి వచ్చిన మొదటి మహిళా సిబ్బందిలో ఒకరుగా గుర్తింపు పొందానని,దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో పెద్ద తుఫానును ఎదుర్కొని మరీ ప్రపంచాన్ని చుట్టివచ్చానన్నారు. జీవితం సవాళ్లతో నిండ ఉంటుందని,ఈ వాస్తవాన్ని గుర్తించి విద్యార్థులు తమకు దక్కిన సౌకర్యంతమైన పరిధి నుండి బయటకు వచ్చి పోరాడాలని,తమ లక్ష్యాలను సాధించటానికి ఎన్నో ప్రతిబంధకాలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి, డాక్టర్ శ్రీరేఖ,డాక్టర్ లాల్ అహ్మద్ బోధన బోధనేతర సిబ్బంది,సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' పరీక్షల కేంద్రాలను శివకుమార్ పరిశీలన

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని ముప్పవరం పి.ఎస్.ఎన్.సి.సి ఉన్నత పాఠశాల పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలల్లో గల పరీక్షల కేంద్రాలను గురువారం జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ శివకుమార్ పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో గల వసతులు మౌళిక సదుపాయాలను అయన పరిశీలించి అయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అందరు పాస్ అవ్వాలని అలాగే త్వరలో విద్యార్థులకు వందరోజుల కార్యాచరణ ప్రణాళిక వస్తుందని ఉపాధ్యాయులు తప్పనిసరిగా దీనిని పాటిస్తూ అమలు చేయాలన్నారు. ఈ పరిశీలనలో అయన వెంట మండల విద్యాశాఖధికారి గోగుల వీరాంజనేయులు,ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

బాల కోటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా సత్యనారాయణ

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని అరవపల్లి గ్రామం బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థాన పాలక మండల బోర్డు కమిటీగా రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల ప్రకారం కొమ్మూరు సత్యనారాయణ బాలకోటి స్వామివారి దేవస్థానం చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. మిగిలిన పాలక మండల సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గ సభ్యులను టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ పలువురు టిడిపి,జనసేన,బిజెపి నాయకులు అభినందించారు.

ఉల్లికోడు పురుగు నివారణకు చర్యలు

విశాలాంధ్ర - పర్చూరు : వరి పంటలో ఆశించే ఉల్లికోడు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు కామాక్షి, అచ్యుతరామరాజు రైతులకు అవగాహన కలిగించారు. మండలములోని చెరుకూరులో ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులతో చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వరి పంట నాటిన 20 రోజుల నుండి పిలక దేశ వరకు పురుగు ఆశిస్తుందని తెలిపారు. పురుగు ఆశించిన తర్వాత అంకురం ఉల్లికాడ వలే ఉండి లేత ఆకుపచ్చగా పొడవాటి గొట్టంగా మార్పు చెందిన తర్వాత వీటికి కంకులు రావని తెలిపారు. పురుగు నివారణకు రైతులు కార్బోఫ్యూరాన్ లేదా ఫిప్రోనిల్ ఎకరానికి 10 కేజీల గుళికలను పిచ్చికారీ చేయాలని తెలిపారు. సమావేశంలో ఏడిఏ ప్రవీణ,మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు,వ్యవసాయ సిబ్బంది,రైతులు ఉన్నారు.

ఇసుక రవాణా నిలువరించడంపై నిరసన

కొల్లూరు కరకట్టపై ఇసుక ట్రాక్టర్లను నిలిపి ఆందోళనతో ఉద్రిక్తత

విశాలాంధ్ర-కొల్లూరు : కృష్ణా నది నుంచి ఇసుక రవాణాను అధికారులు నిలువరించడంతో ట్రాక్టర్ల యజమానులు నిరసనకు దిగారు. గురువారం కొల్లూరు కరకట్ట వద్ద ఇసుక నింపుకొని వస్తున్న ట్రాక్టర్లను పోలీసు, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అయితే రెండు ఇసుక ట్రాక్టర్లను మాత్రం రోడ్ల నిర్మాణానికి ఇసుక పేరుతో సిబ్బంది రవాణాకు అనుమతించడంతో జనసేన నాయకులు, ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఆందోళనకు దిగారు. నిబంధనలు అమలు చేసే విషయంలో అందరికీ ఒకే నిబంధన వర్తించాలని, రెండు ట్రాక్టర్లను ఏ నిబంధనల ప్రకారం రవాణాకు అనుమతించారంటూ కరకట్టపై ఆందోళన చేపట్టారు. తమకు జీవనాధారం అయిన ఇసుక రవాణాను తాము సైతం చేపట్టాల్సిందేనని ఇసుక నింపుకున్న వాహనాలను కరకట్ట వద్దకు తీసుకువచ్చి రోడ్డుపై నిలిపి నిరసనకు దిగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సుమారు 52 ఇసుక నింపుకున్న ట్రాక్టర్లు రావడంతో కొల్లూరు నుంచి లంక గ్రామాలకు వెళ్లే మార్గం పొడవునా ఇసుక వాహనాలు దర్శనమిచ్చాయి. ఇసుక ట్రాక్టర్ల యజమానులు, జనసేన నాయకుల ఆందోళన విషయం తెలుసుకున్న కొల్లూరు పోలీసులు వారితో చర్చలు జరిపారు. ఇసుక నింపుకొని వెళ్లిన రెండు ట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని, ఆందోళనకు దిగిన వ్యక్తులు తీసుకొచ్చిన ఇసుక వాహనాలను వెనక్కు తీసుకువెళ్లాలని సూచించడంతో ఆందోళనను విరమించారు.

తెలుగు యువత అధ్యక్షుడిగా బాలకృష్ణ

విశాలాంధ్ర - వేటపాలెం : చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగంగా,చీరాల నియోజకవర్గంలోని అన్ని అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంలో చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా దోగిపర్తి బాలకృష్ణను ఎన్నుకోవడం జరిగింది. తన నియామకంపై స్పందించిన దోగిపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ ఈ పదవికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య,నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్,పార్టీ సీనియర్ నాయకులు గౌరీ అమర్నాథ్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం,రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం నా సహకారం పూర్తిగా అందిస్తాను,యువతను చైతన్యవంతం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాను అని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీడీపీ నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాలకృష్ణను అభినందించారు.

వేటపాలెం రైల్వే స్టేషన్ వద్ద అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని వేటపాలెం రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే క్వార్టర్స్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్లను దగ్ధం చేసిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు మంటలను గమనించి వెంటనే రైల్వే గార్డుకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రైల్వే గార్డు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈ విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు తెలియజేశారు. రైల్వే అధికారులు కూడా వెంటనే సంఘటనా స్థలాన్ని చేరుకుని దగ్ధమైన వైర్లను పరిశీలించారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను తెలుసుకునేందుకు, నిందితులను గుర్తించేందుకు రైల్వే భద్రతా సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి రోజుల్లో ఆకతాయిలు రైల్వే స్టేషన్ పరిధిలో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా రైల్వే అధికారులు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని వారు కోరుతున్నారు.

అట్టహాసంగా హనుమంతరావు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - బల్లికురవ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు ఆదేశాలతో గురువారం బల్లికురవ మండల టిడిపి అధ్యక్షుడిగా ధూళిపాళ్ళ హనుమంతరావు ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయం నుంచి తెలుగుదేశం పార్టీ అభిమానులతో ర్యాలీగా బయలుదేరి బల్లికురవ నాలుగు రోడ్ల జంక్షన్లో ఉన్న టీడీపీ వ్యవస్థాపన అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు,మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు విగ్రహాలకు పూల దండలతో నివాళులర్పించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, బల్లికురవ సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, డిసిసి నెంబర్ కోయి పేరయ్య,నక్క బొక్కలపాడు సర్పంచ్ ధూళిపాళ్ళ బులిరామయ్య,అంబడిపూడి మాజీ సర్పంచ్ మండలపు సుధాకర్,దద్దాల అంజయ్య,ఉప్పమాగులూరు కాశి విశ్వేశ్వరరావు, కార్యకర్తలు,తెలుగు యువత,ఐటిడిపి అధ్యక్షులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - చీరాల : ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు చీరాలలోని శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు ఏ.ప్రసాద్ తెలిపారు. 14వ తేదీ శుక్రవారం ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఈ పోటీలలో పాల్గొనాలన్నారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో అందరూ పాల్గొని వారోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

సేవతో సత్తా చాటుతున్న వెంగళ భరత్

బీసీ సెల్ అధ్యక్షుడిగా గుర్తింపు

విశాలాంధ్ర - చీరాల : తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గంలో సేవాభావం, క్రమశిక్షణ,ప్రజల పట్ల మమకారం ఆధారంగా ఎదుగుతున్న నాయకుడు వెంగళ భరత్ బాబును పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే ఆయన కృషిని గుర్తించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో భరత్ బాబును టీడీపీ చీరాల నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడిగా నియమించారు. పార్టీ వర్గాలు ఈ నియామకాన్ని భరత్ బాబు చేసిన సేవలకు సరైన గుర్తింపుగా అభివర్ణించాయి. వేటపాలెం నుంచి చీరాల వరకు ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు,ప్రజల సమస్యల పరిష్కారానికి చూపిన చొరవ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. గత ఎన్నికలలో పార్టీ విజయానికి కీలకంగా పనిచేసిన భరత్ బాబు,ఇప్పుడు కొత్త బాధ్యతలతో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ లభించిన సందర్భంగా వేటపాలెం మండలం దేశాయిపేట నూలు మిల్లు సెంటర్‌లో మండల తెలుగు యువత ఆధ్వర్యంలో వెంగళ భరత్ బాబు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బాణాసంచా పేల్చి,స్వీట్లు పంచి జై బాబు నినాదాలతో ప్రాంతం మార్మో గింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు నాసిక వీరభద్రయ్య,కర్ల శ్రీనివాసరావు పాల్గొని భరత్ సేవా తపనను అభినందించా రు. ఇటీవల వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిన భరత్ బాబు,వేటపాలెం మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమలు,పత్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగునాట సంక్షేమ పథకాల రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడు పట్ల తన అభిమానాన్ని వ్యక్తం చేసిన భరత్ బాబు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ భరోసా,మహిళలకు డ్వాక్రా, పేదలకు అన్నా క్యాంటీన్ ఇవన్నీ బాబు చూపిన అభివృద్ధి మార్గా లు అన్నారు. చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షు తో మరింతకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

చిరస్మరణీయుడు అందెశ్రీ

విశాలాంధ్ర-పొన్నూరు : పల్లెపునును ప్రకృతి ఆత్మను మనిషి స్థితిగతిని అక్షరాలుగా పేర్చి కవిత్వం మలిచిన సెల్ఫీ అందెశ్రీ అని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు బాంబే బాబు అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ అందెశ్రీలో కవిత్వ పటిమను గుర్తించిన సినీ దర్శకుడు ఎలమంచిలి శేఖర్ రూపొందించిన గంగ సినిమాలోని పాటలతో తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన పూర్తిగా పరిచయం అవడం జరిగింది. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనేటువంటి పాటలు మనిషిలో స్వార్థాన్ని బయటపెట్టి నిస్వార్థంగా మెలగాలని దేవుళ్ళ పెదుతూ అక్రమార్జన చేయకూడదని మంచి సందేశం ఇవ్వడం ద్వారా నంది అవార్డుతో పాటు రాష్ట్రపతి అవార్డును పొందగలిగారని అన్నారు. ఆయన పాటలు వెండితెర మీద అనేక మంది నటుల ద్వారా శాశ్వతంగా ప్రజల మనసులు నిలబడిపోయాయని అన్నారు. అందెశ్రీ పాటలను ప్రజానాట్య మండలి కళాకారులకు అందడం జరిగిందని, ప్రజల మధ్య రాష్ట్ర మహాసభలలో ప్రజానాట్యమండలి నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాలలో ఆయన పాల్గొనడం జరిగిందని ఆరేటి అన్నారు. కార్యక్రమంలో రాజు, రాఘవ, నరసింహారావు భాషిద్, పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో రైతు సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండలం బొందిలపాలెం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ నిర్వ హించిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ఉచితంగా ఎలుకల నిర్మూలన మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక ఎలుకల నివారణ చేపట్టి పంటలను కాపాడుకోవాలని కోరారు. రైతులకు పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు సకాలంలో అందిస్తూ రైతు సంక్షేమ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులను గాలికి వదిలేసారని, ఎన్డీఏ పాలనలో రైతులు ఆర్థిక ప్రగతి సాధించేందుకు 90శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్, మైక్రో న్యూ ట్రేడ్లు, వ్యవసాయ పరికరాలు అందించడమే కాక, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతు అధిక దిగుబడి ఆదాయం పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు వరి పంట తో పాటు, సాగునీరు పుష్కలంగా ఉన్న మెరక ప్రాంతాల్లో ఉద్యాన పంటలైన పండ్లు కూరగా యలు సాగు చేసి అధిక ఆదాయంతో ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలో ఈ ఏడాది 25 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖల అధికారులు పంట సాగులో మెలకువలు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ప్రతి ఇంటిపై (సూర్య ఘర్) సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సోలార్ వలన ప్రతి ఒక్కరికి విద్యుత్ ఖర్చు ఆదావుతుందని, పర్యావరణానికి మేలు జరుగుతుందని, విద్యుత్తు గ్రిడ్డుకు అమ్మడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని ఆయన తెలిపారు. సోలార్ ప్యానల్ ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సౌకర్యం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల నాయకులతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో 'బ్రెయిన్' లేబొరేటరీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రతిష్టాత్మక బయో మెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(బ్రెయిన్) నెట్‌వర్క్ లేబొరేటరీని ఏర్పాటు చేశారు. రూ. 1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌ను ఈ నెల 14న ఐసీఎంఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ(చెన్నై) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ మర్హేకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. కాగా ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ గణేష్ కుమార్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు.

సీఐగా బ్రహ్మం బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.బ్రహ్మం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది నూతన సీఐకి స్వాగతం పలికారు. ఇటీవల రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇప్పటివరకు రాజధాని ప్రాంత ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కె.బ్రహ్మంను ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ బ్రహ్మం మాట్లాడుతూ ప్రజా భద్రత విషయంలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

పొన్నూరులో పర్యటించిన జేసీ

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలోని పంట పొలాలను గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. మామిళ్ళపల్లి గ్రామంలోని ఈ-పంట ఖరీఫ్ 2025 సంవత్సరమునకు సూపర్ వైజరీ చెక్ క్రింద 40 రికార్డులు కేటాయింపబడినవి. వాటిని విజిట్ చేసి ఈ-పంట నమోదు సక్రమంగా చేశారా? లేదా? పరిశీలించారు. గ్రామంలోని రైతులతో ముఖాముఖి మాట్లాడి గత సంవత్సరం ఏ ధరకు రైతులు అమ్ముకున్నది ?, గోతాలు రైస్ మిల్లర్స్ సప్లై చేస్తున్నారా ? ట్రాక్టర్లు లేదా లారీలు ధాన్యం తరలించడానికి ఎన్ని ఉన్నవి, వాటికి జిపిఎస్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారా ? రైతు సేవ కేంద్రాలలో తేమశాతం పరీక్ష చేసే మిషన్లు అన్ని క్యాలిబ్రేషన్ చేయించుకొని రెడీగా పెట్టుకున్నారా ? మొదలగు విషయాలన్నింటిని స్థానిక వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ, రామారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మాణిక్యారావు, వీఆర్‌వో పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-దర్శి: దర్శి పోలీసు సాధారణ తనిఖీల్లో భాగంగా దర్శి డీఎస్పీ కార్యాలయాన్ని, దర్శి, ముండ్లమూరు మరియు తాళ్ళూరు పోలీసు స్టేషన్ లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు మరియు శాంతి భద్రతల అంశాలపై దర్శి డీఎస్పీ తో క్షుణ్ణంగా చర్చించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. దర్శి, ముండ్లమూరు మరియు తాళ్ళూరు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్ల యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ ల నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డ్ లను పరిశీలించి, నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ ల యొక్క నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్ చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వాహనదారులు ట్రాఫిక్ మరియు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నియమాలను కచ్చితంగా పాటించినప్పుడు రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఎస్పీ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, ఇరువైపులా చూసి ముందుకు సాగాలని, అతి వేగంగా వెళ్లరాదని, మద్యం సేవించి వాహనం నడపకూడదు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడిపితే, ఎదుటివారు కూడా సురక్షితంగా ప్రయాణిస్తారు. మీ కుటుంబం మీ కోసం ఎదురు చూస్తోందని ప్రజలు, వాహనదారులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, అనుమానితులను తనిఖీచేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, వాటిని గ్రామ, మునిసిపాలిటీ, పలు శాఖల సిబ్బంది సహకారంతో శుభ్రపరచడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు తగ్గాయని తెలిపారు. మహిళల భద్రత విషయంలో పలు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అత్యవసర సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగలిగితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమ శిక్షణతో మెదులుతూ అంకితభావంతో విధు లు నిర్వహించాలని, సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సీఐ జి.అసాం, ఎస్సై ఇన్సెక్టర్ ఎం శ్రీనివాసరావు, దర్శి మురళి, ముండ్లమూరు ఎస్సై కమలాకర్, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున పాల్గొన్నారు. నివారణ కు కృషి చేసినందుకు ఆయన సేవలను కొనియాడారు.

ఆక్రమణల స్థలానికి ఫెన్సింగ్

విశాలాంధ్ర – వినుకొండ : ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా, విను కొండ మున్సిపల్ అధికారులు స్థానిక క్రిస్టియన్ పాలెం ప్రాంతంలో సంవత్స రాలుగా ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమ ణలపై కఠిన చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆక్రమణకు గురైన సర్వే నెంబర్ 390/1 సుమారు 1 ఎకరం 13 సెంట్ల విలువైన స్థలాన్ని అధికారులు గురువారం నాడు స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమణలను తొలగించి, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వ ర్యంలో భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. వినుకొండ పట్టణ, రూరల్ సీఐలు ప్రభా కర్, బ్రహ్మయ్యల పర్యవేక్షణలో బందోబస్తు జరిగింది. స్వాధీనం చేసుకున్న స్థలాన్ని భవిష్యత్తులో ప్రజా అవసరాలకు వినియోగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేయడం తగదు

డాక్టర్ ఎన్.తులసీరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత్ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూపై విమర్శలు చేయడం తగదని, సంస్కృతి, సాంప్రదా యాలు, ఆచారాలను గౌరవించే ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు సోషల్ మీడియాలో నెహ్రూ వ్యక్తిగత హననానికి పాల్పడటం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసీరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.తులసీరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసి, పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి అతి పేదరికంలో ఉన్న భారత్‌ను ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి, కొరివి వినయ్ కుమార్, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు , రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల్, తెలుగు సాహితీవేత్త డాక్టర్ వి.సింగారావు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

College Code : BSRC
BSR COLLEGE OF EDUCATION (B.ED)
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole, A.P.)
PAMUR - 523 108, Prakasam Dt, A.P. email : bsr.edn2016@gmail.com
Ph: 94903 26808, 95058 56008, 94921 18596, 86393 88004, website: www.bsrcollege.in
B.Ed. Admission Notification for Category 'A' & 'B' Seats
Applications are invited from eligible candidates for Management Quota (Category-B) & Spot Admissions (Category-A) Seats for the academic year 2025-2027
Category - A: 75 Seats | Category- B: 25 Seats | EWS: 10 Seats | TOTAL: 110 Seats
Application form can be downloaded from college website: www.bsrcollege.in or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person / online between 10 am to 5 pm on any working day or by post on or before 15/11/2025. Selection of candidates will be made as per Government / APSCHE guidelines, Andhra Pradesh.
PRINCIPAL Secretary & Correspondent

ACHARYA COLLEGE OF EDUCATION
Kagithalagudem (V), Cumbum (M)- 523333, Prakasam Dist, A.P.
(Recognised by N.C.T.E & Affiliated to Andhra Kesari University)
website: www.acharyacollegeofeducation.in, email : acharyabedcollege@gmail.com
B.Ed ADMISSIONS NOTIFICATION : 2025
CATGORY-B (25%) UNDER MANAGEMENTQUOTA & SPOT ADMISSIONS (CATEGORY-A)
Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidates seeking admission into two Years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B Seats.
CAT-B Spot admissions will be conducted at college from 14-11-2025 to 15-11-2025.
Interested candidates may come with all original certificates and Tuition fee.
Vacancy Position : Category -B (Management Quota) - 25 Seats
Category -A (Spot Admission) - 75 Seats
EWS Quota - 10 Seats
Cell: 98855 10345, 70952 02040. PRINCIPAL : 70952 02040

కష్టపడే కార్యకర్తకు టీడీపీలో సముచిత స్థానం

మండల, క్లస్టర్,యూనిట్,గ్రామ,బూత్ కమిటీల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు టీడీపీలో సముచితమైన స్థానం,గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో నూతన మండల,క్లస్టర్,యూనిట్, గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.తొలిత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఎమ్మెల్యే ఏలూరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి క్లస్టర్,యూనిట్, బూత్ స్థాయిలో రూపొందించిన వ్యవస్థ కీలక పాత్ర పోషించిందన్నారు.ఈ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ సిద్ధాంతాలు,కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరాయన్నారు.పార్టీ కోసం నిరంతరం ప్రతి కార్యకర్త కృషి చేశారన్నారు.ప్రమాణ స్వీకారం చేస్తున్న వారికి ఇది కేవలం పదవి కాదు వారికి ఇచ్చిన గౌరవం అన్నారు. పార్టీకి కష్టపడిన వారందరికీ గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు.పార్టీలో అందరూ సమానమే.ప్రతి ఒక్కరి త్యాగానికి భవిష్యత్తులో తప్పకుండా గౌరవం లభిస్తుందన్నారు.మనందరి లక్ష్యం ఒకటే రాష్ట్రాభివృద్ధి, తెలుగుదేశం బలోపేతం"అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ప్రధాన ధ్యేయంగా పని చేయాలి ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ స్థానిక ఎన్నికల ఫలితమే పార్టీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది అని అన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగింపు సందర్భంగా,నూతనంగా ఎన్నికైన మండల,క్లస్టర్, యూనిట్,బూత్ కమిటీ సభ్యులు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తామని ప్రమాణం చేశారు.కార్యకర్తల సహకారం, సమన్వయం ద్వారా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే ఏలూరి విశ్వాసం వ్యక్తం చేశారు. బూతు క్లస్టర్ యూనిట్ గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ వేడుక కన్నుల పండుగ జరిగింది.వేలాది మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణం తలపించింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన కమిటీ సభ్యులందరికీ అభినంద నలు తెలిపారు.అలాగే రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తిరుమల శెట్టి శ్రీహరి,షేక్ శంషుద్దీన్,కోడూరి శేష బ్రహ్మచారి,కారుమంచి కృష్ణ, హుస్సేన్‌లను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు,మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు,నాయుడు హనుమంతరావు, నల్లపునేని రంగయ్య చౌదరి,షేక్ సంసుద్దీన్,తిరుమల శెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన విచిత్ర వేషధారణలు

విశాలాంధ్ర - మార్టూరు : స్థానిక ప్రముఖ విద్యా సంస్థ రాయల్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్‌కు విశేషమైన స్పందన లభించింది.పిల్లలలో దాగిఉన్న సృజనాత్మకతకు అద్దం పట్టింది.న్యూస్ పేపర్‌తో డ్రెస్,పాలిథిన్ కవర్స్‌తో డ్రెస్ విశేషంగా ఆకట్టుకున్నాయి. పి.స్వప్న, క్యాంపస్ ఇంచార్జి రత్నప్రభ,సర్తాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుపతయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-పీసీపల్లి: పెదఅలవలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మలినేని తిరుపతయ్య అనారోగ్యంతో బాధపడుతున్నడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గురువారం తిరుపతయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య గద్దం బాల సుబ్బయ్య పువ్వాడి నాగరాజు నాగోతి శ్రీను ఏనుగంటి నాగేంద్రబాబు పువ్వాడి బ్రహ్మయ్య పువ్వాడ మల్లికార్జున కొల్లా ప్రతాప్ ,నాయకులు ఉన్నారు.

ఎంఈవోగా వెంకట భాస్కర్

విశాలాంధ్ర-పుల్లలచెరువు: కంభం ప్రభుత్వ హైస్కూల్లో అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటభాస్కర్ పులలచెరువు ఎంఈవో (ఎఫ్ఏసి)గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్జెడి ఆదేశాల మేరకు ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

నేడే వినుకొండ టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - వినుకొండ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన పార్టీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం శుక్రవారం ఉదయం 9:00 గంటలకు వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో జరగ నుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పట్టణ, మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, మరియు బూత్ స్థాయి, గ్రామ/వార్డు అను బంధ కమిటీల , మండలా అను బంధ కమిటీలు , నియోజకవర్గ అనుబంధ కమిటీలు బాధ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మరియు అభిమానులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పసుపు చొక్కా ధరించి హాజరు కావాలని జీవీ పిలుపునిచ్చారు.

నేడే చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. సమస్యలు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని సూచించారు.

గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ప్రణాళికలో భాగంగా గ్రామాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు మండల స్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు గురువారం మొదటి రోజు శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత గ్రామాల్లో మరుగుదొడ్ల వాడకం బహిరంగ మలవిసర్జన నివారణ పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ పరిశుభ్రమైన పర్యావరణాన్ని ఎలా నిర్వహించాలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రమైన జీవనశైలి అలవర్చుకునేటట్లు ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు గ్రామాల్లో ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి ప్లాస్టిక్‌పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న వెంకటేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-దర్శి: నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ తాళ్లూరి వైసిపి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ చేరికతో నియోజకవర్గంలో ఆ పార్టీకి పెద్ద షాక్ తగిలినట్లేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.మాజీ వైస్ ఎంపీపీ యిదమకంటి రమాదేవి, తోపాటు తాళ్లూరు మండలం లోని 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడి ని అయ్యానని అన్నారు.గత టిడిపి పాలనలో దొర్నాపు వాగుపై బిడ్జి వంటి శాశ్వత పథకాలను రూపకల్పన చేశారని తెలిపారు.ఈ కార్యక్రమం లోకదియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు పాపారావు, నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గం లోని ఐదు మండల పార్టీ అధ్యక్షులు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీను మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు మాజీ మండల బీసీ సెల్ పిన్నిక రమేష్ యువ నాయకులు నవులూరి సాగర్, దర్శి నియోజకవర్గం మరియు తాళ్లూరు మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బ్యాంకు రుణాలపై కళాజాత

విశాలాంధ్ర- వెలిగండ్ల: రైతులు సహకార బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని సీఈవో రమణయ్య కోరారు. గురువారం మండలంలోని వెలిగండ్ల నాగులవరం గుడిపాటి పల్లి తదితర గ్రామాలలో ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కనిగిరి వెలిగండ్ల సొసైటీ వారి ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన వృద్ధి డిపాజిట్ పథకం బంగారంపై రుణాలు రైతులకు వ్యవసాయ రుణాలు తదితర అంశాల గురించి ఎండమల్లి చిరంజీవి కళాబృందం వారిచే గ్రామాలలో కళాజాత నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సొసైటీ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల క్లస్టర్ ఇన్‌ఛార్జిగా కాశయ్య

విశాలాంధ్ర -వెలిగండ్ల: తెలుగుదేశం పార్టీ వెలిగండ్ల మండల క్లస్టర్ ఇన్చార్జిగా మీనిగ కాశయ్య ను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియమించారు . గురువారం కనిగిరి అమరావతి క్యాంపు కార్యాలయంలో మీనిగ కాశయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా పిన్నిక బాలకోటయ్య, రాళ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షునిగా కొనతం బాలసుబ్బారెడ్డి లను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. క్లస్టర్ ఇన్చార్జిగా నియమింపబడిన మీనిగ కాశయ్య మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయతగా పనిచేసి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మరియు మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు సానా జయపాల్ రెడ్డి,రాయల వెంకటేశ్వర్లు, ముక్కు శ్రీనివాసరెడ్డి, సంపతి రాజగోపాల్, ముక్కు దిబ్బారెడ్డి, కొప్పుల గురవయ్య గురవయ్య, కారుమంచి నాగూరు, అంగిరేకుల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.